

చెహోవ్ కథ

# కళా ప్రయోజనం



రష్యన్‌మూలం: చెహోవ్
తెలుగు గొంతు: కరుణాకరుణ

సంస్కారవంతులైన పెద్ద మనుషులిద్దరు కబుర్లు చెప్పుకుంటున్నారు.

"ఇంచుమించు సాహిత్యమంతా అధ్యయనం చేశాననుకో... చెయిన్, లెస్సింగ్. ఆ రోజుల్లో నా మిత్ర బృందమంతా కవులూ, కళాకారులూ. కంపెనీ మాత్రమే కాదు. నేనూ రాసేవాణ్ణి. కొన్ని అచ్చయ్యాయి కూడా. నన్ను 'పండిత కవి' అనేవాళ్లు. స్వయంగా బొమ్మలు వెయ్యకపోయినా మంచి కళా విమర్శకుడిగా నాకు పేరుంది. ఇవన్నీ, చాలా మట్టుకు, జన్మతః వచ్చే లక్షణాలులే. ఆర్టిస్టు ఎంత గొప్పవాడు కానీ, ఏ గీత ఎక్కడ తప్పుపోయిందో, ఏ రంగు ఎక్కడ నప్పలేదో యిట్టే చెప్పెయ్యగలను. పేర్లతో యింప్రెస్ అయిపొయ్యేవాణ్ణి కాదు

అదేమిటీ. తినటమే లేదు. తీసుకో" అంటూ గ్లాసులో కాసింత వైను వంపాడు.

"ఇంక తినలేనులే. నాటకకళ క్షీణదశలో వుందంటూ ఏదో చెబుతున్నావు. క్షీణదశేమిటి, పాతాళానికి చేరుకొంది".

"అలా కాదులే. ఆధునిక కళాకారులు వాస్తవికతకు ఎక్కువ ప్రాధాన్యమిస్తారు. అంటే, వున్నదున్నట్టుగా చూపించటం. జీవితంలో ఏం చూస్తావో నాటక రంగం మీదా అదే చూస్తావు. ప్రేక్షకులక్కావలసింది అదేనంటావా? కాస్త నటనా వైదుష్యం కావద్దూ. జీవితంలో విసిగెత్తే కదా మనం నాటకాలకెళ్లేది. మళ్లీ అక్కడా యిదే గోలా?... కాస్త ఉద్రేకం. కాస్త ఉద్వేగం. కాస్త వినోదం. ఆశ్చర్యం. సంభ్రమం యివి కావద్దూ! వెనకటి రంగస్థల నటులు ఎంచక్కగా గొంతెత్తి పాత్రోచితంగా డైలాగులు చెప్పేవారు! అది కొంత కృత్రిమంగా వున్నా, అందులో ఓ అందముంది. ఓ వుదాత్తత వుంది. నాటకీయత లేకపోతే నాటకమేమిటీ! ఆ పదఘట్టనలు, ఆ ఛాతీ మీది చరుపులు, ఆ సుదీర్ఘ ఉపన్యాసాలు అందులో కళ వున్నది. పైగా ఆ ఇతివృత్తాలెంత ఉదాత్తమైనవి.

ప్రభుభక్తి, కర్తవ్యదీక్ష, త్యాగనిరతి... ప్రతిసీనులో నిస్వార్థత, కథానాయకుడి సాహసకార్యాలు, దుష్టుల చేతిలో అమాయకుల కష్టాలు, చివరన హీరో వచ్చి అందర్నీ రక్షించటం... ఇప్పుడు. ఎలా వుందో అలాగే

చూపిస్తారట. నాటకమంటే నవ్వులాటైపోయింది. మొహానికి రంగు లేకుండా, ఎవడో రంగు బట్టల్తో, ఆషా మాషీగా నడుచుకుంటూ వచ్చి స్టేజెక్కుతాడు. అదే నటన. వాడు హీరో కాగలడా? నేను జడ్జిని కదా. అలాంటి వాడు గనక నా కోర్టులో కనిపిస్తే సెక్షన్ 119 ప్రకారం మూడు కాదు నాలుగు నెలల శిక్ష విధిస్తాను.

కాలింగ్ బెల్ మోగింది. ఓ కుర్రాడు, వీపు మీద స్కూలు బాగుతో ప్రవేశించాడు.

"అంకుల్, మమ్మీ, ఈ ఉత్తరం మీకిమ్మంది" అంటూ కవరు ఒకటి చేతిలో పెట్టాడు.

కవరు చించి, ఉత్తరం చదువుకుని,

"రా" అంటూ కుర్రాణ్ణి తీసుకుని లోపలి గదిలోకెళ్లి తలుపేశాడు.

లోపల తిట్లు. పిల్లవాడి ఏడుపు 'కొట్టొద్దు. కొట్టొద్దు' అంటూ ప్రాధేయపడుతున్నాడు. దెబ్బలాట కాదు.

కాసేపటికి తలుపు తెరుచుకుంది. అలసిపోయిన పెద్దమనిషి బయటికొచ్చాడు. ఆ వెనకే వెక్కిళ్లతో కుర్రాడు కన్నీళ్లు తుడుచుకుంటూ వచ్చి, బ్యాగ్ తీసుకొని వెళ్లిపోయాడు.



### కొలెస్టరాల్ తగ్గించే గుడ్డు

ప్రోటీన్లు ఎక్కువగా వుండే గుడ్లు తినేందుకు చాలా మంది తటపటాయిస్తారు. కానీ ఒక నియమం ప్రకారం తీసుకున్న గుడ్లు, రక్తంలోకి కొలెస్టరాల్ పోకుండా అడ్డుకుంటా యంటున్నారు విదేశీవైద్యులు. జంతువులకు గుడ్లను తినిపించి పరిశీలించి తెలుసుకున్న సంగతట ఇది. కనుక రోజుకు ఒకటి, రెండు గుడ్లు తీసుకుంటే హృదయానికి కూడా ఎలాంటి హానీ జరగదని హామీ ఇస్తున్నారు వీరు.

"ఏమైంది?"

"అబ్బే ఏం లేదు. 'పిల్లాడు మాట వినటం లేదూ. నాలుగు తగిలించి పంపు' అంటూ చెల్లెలు ఉత్తరం రాసింది".

"దేంతో కొట్టావు?"

"బెల్టుతో. మరిదేంతో కొట్టినా కుర్రాళ్లు వినరు కదా. ఆఁ ఏం చెబుతున్నానూ. ఆ రోజుల్లో స్టేజి ఎలా వుండేదంటే... అసలు నాటకాల్లో చూపించ వలసిందేమిటి?

దయ. కరుణ. కొన్నిసార్లైతే నాకు నాటకం చూస్తుంటే కన్నీళ్లాగక పొయ్యేది. వెక్కి వెక్కి ఏడ్చేవాణ్ణి. ఏడుపు ఆపుకోలేనందుకు మా ఆవిడ నన్ను ఎగతాళి చేసేది కూడాను. స్టేజంటే మనలోని వుదాత్త లక్షణాలకో ప్రతిబింబం. అసలు కళా రహస్యమే అది కదా! మనిషిలోని దైవత్వాన్ని వెలికి తెచ్చేది. ఇవన్నీ మన పూర్వీకులకు తెలిసినట్టుగా ఈనాటి కుర్రకారుకు తెలియవు. చూడు, ఆ జ్ఞాపకాలతోనే నాకు కన్నీళ్లాగటం లేదు. కమాన్, ఈ సందర్భంగా మరో గ్లాసు... లాంగ్ లివ్ ది గ్రేట్ ఆర్ట్...."

"ఛీర్స్. మన పిల్లలకూ మన లక్షణాలే రానీ".

గ్లాసు ఖాళీచేసి మళ్లీ చర్చకుపక్రమించారు మిత్రులు. ■


ఉచితం ఉచితం ఉచితం ఉచితం ఉచితం ఉచితం ఉచితం ఉచితం ఉచితం

**ముత్యాల సరాలు**

## మత సిద్ధాంతాలు

మనప్రక్కనే వున్న పేదవాడిని వదిలేసి మతపరమైన సిద్ధాంతాలను ప్రపంచానికి ప్రకటించే విధానం సరి కాదు. ఆదివారం ఏ పనీ చేయకూడదు అన్నది యూదా మత సిద్ధాంతం. ఒక ఆదివారం యేసుక్రీస్తు ఒక చెయ్యి పడిపోయిన వాడిని బాగుచేశాడు. మంచి పని చెయ్యటానికి మత సిద్ధాంతాలు అడ్డురాకూడదు అని ఆ సభలో బోధ చేశాడు.

ఆ సభలో కూర్చున్న మత ప్రవీణులకు ఆయన మీద కోపం వచ్చింది. ఆయనను చంపాలని తీర్మానించుకున్నారు. ఇలాంటివే మరికొన్ని మంచి పనులు చేశాక చివరకు సిలువకు ఆయనను మేకులతో కొట్టి చంపారు. క్రీస్తు జీవిత చరిత్ర, ఆయన చేసిన మంచి పనులు, బోధలు, వాటిపై వ్యాఖ్యానాలు, విమర్శలు వున్న క్రొత్తనిబంధన అనే పుస్తకం కావాలంటే మాకు వ్రాయండి. ఉచితంగా పంపిస్తాం.

**నిరీక్షణ**

ఇదీ అడ్రస్

పోస్ట్‌బాక్స్ నెం.608, సీతమ్మధార, విశాఖపట్నం-13.

Vaanikrishna

ఉచితం ఉచితం ఉచితం ఉచితం ఉచితం ఉచితం ఉచితం ఉచితం ఉచితం